హైదరాబాద్
6-8-2023
సంపుటి:08
సంచిక: 336
పేజీలు: 4
వెల: రూ.5/-
CEO & Editor : G. PRUDHVIRAJ
RNI NO: TELTEL/2016/73311
www.samasamajam.in
# సమ సమాజం
SAMA SAMAJAM TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

# జ్ఞానవాపిలో త్రిశూలం

- జ్ఞానవాపి ఆవరణలో త్రిశూలం, స్వస్తిక్, గంట సహా పలు బొమ్మలు
- గోడలు, స్తంభాలు, గోపురాలపై లభ్యం
- వ్యర్థాల్లో విగ్రహ శకలాల గుర్తింపు
- ఫొటో, వీడియోలు సేకరించిన ఏఎస్ఐ
- 'ఇంతెజామియా కమిటీ' సహకారం

2లో

**మసీదులో కొనసాగుతున్న ఏఎస్ఐ సర్వే**

వారాణసీ: జ్ఞానవాపి మసీదులో శుక్రవారం పునఃప్రారంభమైన సాంకేతిక సర్వే రెండో రోజు, శనివారం కూడా కొనసాగింది. ఏఎసఐ(ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా) బృందాల సర్వే సాయంత్రం ఐదు గంటల వరకు



# మణిపూర్‌లో మళ్లీ హింస



**మణిపూర్ బిష్ణుపూర్ జిల్లాలో ఇళ్ల కాపలాదారులపై కాల్పులు**

**తండ్రీకొడుకు సహా ముగ్గురి మృతి.. చురాచంద్‌పూర్ నుంచి దుండగులు**

**అక్కడికెళ్లేందుకు ప్రత్యర్థుల యత్నం... పోలీసులు అడ్డుకోవడంతో కాల్పులు**

ఇంఫాల్, జాతుల మధ్య వైరంతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో మళ్లీ హింస చెలరేగింది. బిష్ణుపూర్ జిల్లాలో శుక్రవారం అర్ధరాత్రి మిలిటెంట్లు జరిపిన కాల్పుల్లో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఇద్దరు తండ్రీకొడుకులు ఉన్నారు. జిల్లాలోని క్వాక్టా ప్రాంతానికి సమీపంలో ఉన్న ఉఖా తంపక్ గ్రామానికి చెందిన వీరు.. అర్ధరాత్రి తమ ఇళ్లకు నిరాయుధులుగా

# ఇమ్రాన్‌ఖాన్ అరెస్టు

## మూడేళ్ల జైలు శిక్ష విధించిన కోర్టు

ఇస్లామాబాద్/లాహెూర్, ఆగస్టు 5: పాకిస్థాన్ మాజీ ప్రధాని, పాకిస్థాన్ తహ్రీక్-ఇ-ఇన్సాఫ(పీటీఐ) పార్టీ చీఫ్ ఇమ్రాన్‌ఖాన్ అరెస్టయ్యారు. తోషాఖానా అవినీతి కేసులో శనివారం ఉదయం ఇమ్రాన్‌ను దోషిగా తేలుస్తూ ఇస్లామాబాద్ జిల్లా/సెషన్స్ కోర్టు తీర్పునివ్వగానే.. పోలీసులు ఆగమేఘాల మీద లాహెూర్‌కు చేరుకుని



2లో

# మెడికల్ షాపుల పైకీ బుల్డోజర్!

- అక్రమ నిర్మాణాలంటూ పడగొట్టిన సర్కారు
- అరెస్టుల భయంతో పరారీలో 200 మంది
- మొత్తం 60 నిర్మాణాల పైకి యంత్రాలు
- ప్రతి ఆందోళనకారుడి చేతిలోనూ లాఠీ
- పెద్ద ప్రణాళికతోనే అల్లర్లు: హోం మంత్రి



# మొదలైంది.. కురుక్షేత్రం!

## ధర్మపోరాటంలో భాగస్వాములు కండి: చంద్రబాబు

- దుర్మార్గుడి చేతిలో రాష్ట్రం నాశనం
- ఒక్క చాన్స్ అంటూ పిడిగుద్దులు
- ఉన్న పరిశ్రమలనూ తరిమేస్తున్నాడు
- వీటి గురించి మాట్లాడతాననే నాపై దాడి
- పుంగనూరు పుడింగికి నేను రాకూడదంట
- నాపైనే దాడి చేసి బంద్‌కు పిలుపా?
- జగన్ తర్వాత భారీ దోపిడీ పెద్దిరెడ్డిదే
- శ్రీకాళహస్తి సభలో చంద్రబాబు నిప్పులు
- పోలీసులు సమిధలు కావొద్దని సూచన

తిరుపతి/రేణిగుంట: దుర్మార్గ పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు, ధర్మాన్ని రక్షించుకునేందుకు చేసే పోరాటంలో ప్రజలు భాగస్వాములు కావాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి నుంచే కురుక్షేత్ర యుద్ధాన్ని మొదలు పెడుతున్నామని ప్రకటించారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో శనివారం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొంటే జైల్లో పెడతారని నాటి మహనీయులు భయపడివుంటే మనకు స్వాతంత్ర్యం వచ్చేది కాదన్నారు. ఇప్పుడు కూడా రాష్ట్రంలో అలాంటి పరిస్థితే ఉందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం రావాలని

2లో

# ఆర్టీసీ బిల్లుపై లొల్లి!

- గవర్నర్ వర్సెస్ సర్కార్ అన్నట్టుగా సాగుతున్న వివాదం
- ప్రభుత్వంలో ఉద్యోగుల విలీనం బిల్లులోని ఐదు అంశాలపై వివరణ కోరిన గవర్నర్
- వాటికి సమాధానాలు పంపిన ప్రభుత్వం
- ఆ సమాధానాలు పరిశీలించాక.. మరిన్ని అంశాలపై స్పష్టత కోరిన తమిళిసై
- ఉద్యోగులపై అజమాయిషీ ఎవరిది?.. ఆస్తుల్ని సర్కారు తీసుకుంటుందా అని ప్రశ్న
- ఉద్యోగుల హక్కులను పరిరక్షించేందుకే వివరాలు కోరుతున్నట్టు వెల్లడి
- శనివారం రాత్రి రెండోసారి వివరణ పంపిన సర్కారు.. నేడు బిల్లుకు గవర్నర్ అనుమతి?

హైదరాబాద్: రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసేందుకు ప్రతిపాదించిన 'ఆర్టీసీ చట్ట సవరణ బిల్లు-2023' అంశం మలుపుల మీద మలుపులు తీసుకుంటోంది. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, రాష్ట్ర ప్రభుత్వం మధ్య సాగుతున్న ఉత్తర, ప్రత్యుత్తరాలు, ప్రశ్నలు, సమాధానాలు, వివరణలు.. రాష్ట్ర రాజకీయాలను వేడెక్కిస్తున్నాయి. శుక్రవారం గవర్నర్ తమిళిసై ఆర్టీసీ బిల్లుపై ఐదు




2లో



# 7న రాజ్యసభకు ఢిల్లీ సర్వీసుల బిల్లు.. అదేరోజు చర్చ, ఓటింగ్

ఢిల్లీ ఉద్యోగుల నియామకాలు, బదలీల అధికారాన్ని లెఫ్టినెంట్ గవర్నర్‌కు కట్టబెట్టే ఢిల్లీ సర్వీసెస్ బిల్లు ఈనెల 7వ తేదీ సోమవారంనాడు పెద్దల సభ ముందుకు రాబోతోంది. ఆర్డినెన్స్ స్థానే లోక్‌సభలో తీసుకువచ్చిన నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ (అమెండమెంట్) బిల్లు-2023 ఇప్పటికే విపక్ష సభ్యుల ఆందోళన, వాకౌట్ల మధ్య లోక్‌సభ ఆమోదం పొందింది. న్యూఢిల్లీ: ఢిల్లీ ఉద్యోగుల నియామకాలు, బదలీల అధికారాన్ని లెఫ్టినెంట్ గవర్నర్‌కు కట్టబెట్టే ఢిలలీ సర్వీసెస్ బిల్లు

# బీసీలకు సంక్షేమ బలం!

- నవరత్నాల ద్వారా అత్యధికంగా బలహీన వర్గాలకే లబ్ధి
- డీబీటీ, నాన్ డీబీటీతో రూ.1.56 లక్షల కోట్ల మేర ప్రయోజనం
- ఇళ్ల స్థలాల లబ్దిదారుల్లోఅత్యధికంగా 16.70 లక్షల మంది బీసీలు
- లబ్దిదారులకు నేరుగా అందుతున్న పథకాల ప్రయోజనాలు
- నాడు బ్యాంకు రుణాలే దిక్కు.. అది కూడా సర్కారు సబ్సిడీ ఇస్తేనే

అమరావతి : రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న బీసీ సామాజిక వర్గానికి అదేస్థాయిలో నవరత్నాల పథకాల ద్వారా గరిష్టంగా లబ్ధి చేకూరుతోంది. వైఎస్సార్ రైతు భరోసా,



2లో

# సాంపాదకీయం

## స్వావలంబన స్వాప్నికుడు



కొద్దిరోజుల కిందట మదన్ దాస్ దేవిగారి మరణ వార్త విన్నపుడు నాతోపాటు లక్షలాది కార్యకర్తలు మాటల్లో చెప్పలేనంత వేదనకు గురయ్యాం. మదన్ దాస్ వంటి ప్రభావశీల వ్యక్తిత్వం గలవారు ఇకపై మన మధ్య కనిపించరన్నది హృదయాన్ని మెలిపెట్టే, భరించక తప్పని వాస్తవం. అయితే, మనపై ఆయన ప్రభావం కొనసాగుతుందనే సత్యమే మనను ఓదారుస్తుంది. అలాగే మనం ముందుకు సాగడంలో ఆయన ప్రబోధాలు, సిద్ధాంతాలు మనకు స్ఫూర్తినిచ్చి, మార్గనిర్దేశం చేస్తాయి. మదన్ దాస్ గారితో చాలా ఏళ్ల పాటు కలసి పనిచేసే భాగ్యం నాకు దక్కింది. ఆయన సరళ స్వభావం, మృదు భాషణాలను నేను చాలా సన్నిహితంగా గమనిస్తూ వచ్చాను. ఆయన అత్యుత్తమ సంస్థా నిర్వహణశీలత గల వ్యక్తి, కాబట్టి ఆయన సాన్నిహిత్యంలో నేను సంస్థాగత కార్యకలాపాల్లో గణనీయ సమయం వెచ్చించేవాణ్ణి. కాబట్టి, కార్యకర్తల సంస్థాగత అభివృద్ధి, ఎదుగుదల సంబంధిత అంశాలు మా సంభాషణలలో క్రమం తప్పకుండా దొర్లడం సహజం. అలాంటి సంభాషణల్లో భాగంగా ఒకసారి ఆయన అసలు ఏ ప్రాంతానికి చెందినవారో చెప్పాలని నేను కోరాను. అప్పుడాయన మహారాష్ట్రలోని షోలాపూర్ సమీపంలో గల ఒక గ్రామం నుంచి వచ్చానని, తమ పూర్వీకులు మాత్రం గుజరాత్ వాసులని నాతో చెప్పారు. అయితే, గుజరాత్‌లో ఏ ప్రాంతం నుంచి వారు వచ్చారో ఆయనకు తెలియదు. అప్పుడు నేను ఆయనకు బదులిస్తూ 'దేవి' అనే ఇంటి పేరున్న ఉపాధ్యాయుడు ఉండేవారని, ఆయన విస్‌నగర్‌కు చెందినవారని చెప్పాను. ఆ తర్వాత ఆయన విస్‌నగర్, వాద్‌నగర్‌లను కూడా సందర్శించారు.

# మొదలైంది.. కురుక్షేత్రం!

పిలుపునిచ్చారు. "అభివృద్ధిలో ఎక్కడో ఉండాల్సిన మన రాష్ట్రం దుర్మార్గుడి చేతిలో నాశనమవుతోంది. రాబోయే ఎన్నికల్లో టీడీపీ జెండా రెపరెపలాడితేనే ఉజ్వల భవిష్యత్‌ను సాధించుకోవచ్చు. 'సైకో పోవాలి-సైకిల్ రావాలి' నినాదాలతో తెలుగు తమ్ముళ్లు ఫ్లెక్సీలు పెడితే పోలీసులు సైకో పదాన్ని తొలగించారు. ఫ్లెక్సీపైన తీసినా ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన సైకో ముద్రను తీయలేరు. అసలు సైకో పదాన్ని తీయాల్సిన అవసరం ఏముంది? అదేమైనా బూతు పదమా? శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి కుటుంబం కేకులా కోసుకుని తినేస్తున్నారు. బియ్యపు రెడ్డి ఎంత విరుచుకుపడితే సైకిల్ జోరు అంత పెంచుతా. నీ బియ్యాన్ని నూకలు చేసి, ఇంకా అవసరమైతే పిండి చేసి ఇడ్లీ, దోసె వేసుకుని తింటా. ఐదేళ్లూ తిన్నదంతా కక్కిస్తా. ఎవ్వరినీ వదిలిపెట్టను" అని హెచ్చరించారు.

**ప్రజలే నాకు శ్రీరామరక్ష**

"45 ఏళ్లుగా రాజకీయాల్లో నన్ను ఆదరించారు. అమరావతి, పోలవరం అభివృద్ధి చేసి బంగారు భవిష్యత్ ఇద్దామనుకున్నా. ఒక్క చాన్స్ అంటూ వచ్చిన సైకో ఇప్పుడు పిడిగుద్దులు గుద్దుతున్నాడు. ప్రాజెక్టుల కోసం కాకుండా, పీఎల్ఆర్ కంపెనీ కోసం పనిచేస్తున్నాడు. వీటి గురించి మాట్లాడతానని నాపై దాడికి దిగారు. 2003లో అలిపిరిలో 23 క్లైమోర్ మైన్ల దాడికే నేను భయపడలేదు. ఈ రాష్ట్రానికి నా అవసరం ఇంకా ఉందని వేంకటేశ్వరస్వామే నన్ను కాపాడారు. పుంగనూరు పుడింగికి నేను అక్కడకు రాకూడదంట. ఎవర్రా నువ్వు? నన్ను ఆపేదానికి? పైగా నాపైనే దాడిచేసి బంద్‌కు పిలుపునిచ్చారు. వివేకాను హత్యచేసినట్టు నన్ను కూడా గొడ్డలి పోటుతో లేపేయాలని అనుకుంటున్నారు. అది సాధ్యపడదు. ప్రజలే నాకు శ్రీరామరక్ష. సైకో బ్రాండ్ల మందుతాగితే కిక్కుతో పాటు పిచ్చికూడా ఎక్కుతుంది. ఇవన్నీ చూస్తే బాధ, ఆవేదన కలుగుతుంది. వైన్‌షాపులో డిజిటల్ పేమెంట్లు పనిచేయవు. ఎందుకంటే అది జగన్ షాపు. రెండు అకౌంట్లు ఉంటాయి. ఒకటి ప్రభుత్వానికి, ఇంకొకటి తాడేపల్లి ప్యాలెసకు. మీ రక్తం తాగుతున్నాడు. అధికారంలోకి వచ్చాక కరెంటు చార్జీలు తగ్గిస్తా. సూపర్ సిక్స్‌లో భాగంగా యువగళం, మహాశక్తి ద్వారా ఆడబిడ్డలను టీడీపీ ఎప్పటికీ మరిచిపోదు. అధికారంలోకి వచ్చాక మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తా. ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తా. రైతులను రారాజులను చేస్తా. ఏడాదికి రూ.20 వేలు ఇస్తా. ఇంటింటికీ సురక్షిత తాగునీటితో పాటు బీసీలకు రక్షణ చట్టాన్ని తీసుకొస్తా. పీ4 విధానం ద్వారా ప్రభుత్వం, ప్రజలు, ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేసి చూపిస్తా" అని చంద్రబాబు పునరుద్ఘాటించారు. అంతకుముందు శ్రీకాళహస్తి పట్టణంలోని ఏపీసీడ్స్ కూడలి నుంచి భేరివారి మండపం దాకా రోడ్‌షో నిర్వహించారు.

**ప్రాజెక్టులకు జగన్ ద్రోహం**

"ఎన్టీరామారావు సీఎం అయ్యాక మొదటిసారిగా రాయలసీమ దశ దిశ తిరగరాశారు. తెలుగుగంగ, హంద్రీ-నీవా, గాలేరు-నగరి వంటి సాగునీటి పథకాలన్నీ ఆయన చలవే. ఈ నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రానికి తీరని ద్రోహం, అన్యాయం చేసింది. ప్రజల్లో చైతన్యం తేవడం కోసం ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి కార్యక్రమాన్ని ప్రారంభించాను. గత టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ప్రాజెక్టుల మీద రూ.68 వేల కోట్లు ఖర్చు పెట్టింది.

# బీసీలకు సంక్షేమ బలం!

(మొదటి పేజీ తరువాయి)

పెన్షన్ కానుక, జగనన్న అమ్మ ఒడి, వసతి దీవెన, విద్యా దీవెన.. ఇలా ఏ పథకాన్ని తీసుకున్నా అత్యధిక లబ్ధిదారులు బీసీలే కావడం ఇందుకు నిదర్శనం. బీసీలంటే దేశానికి బ్యాక్ బోన్ లాంటివారని బీసీ సదస్సులో చెప్పిన మాటను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్యరూపంలోకి తీసుకొచ్చి నాలుగేళ్లుగా సింహభాగం ప్రాధాన్యం కల్పించారు. ఇటు అభివృద్ధి, అటు సంక్షేమంలో సామాజిక న్యాయాన్ని చేకూర్చారు. రాజ్యాధికారంలో బలహీన వర్గాలకు పెద్ద పీట వేశారు. జనాభా ప్రాతిపదికన బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఆయా వర్గాలకు నామినేటెడ్ పదవులను ఇచ్చారు. గత సర్కారు హయాంలో బీసీలకు బ్యాంకు రుణాలే దిక్కు కాగా అది కూడా సర్కారు సబ్సిడీ ఇస్తేనే మంజూరయ్యేవి. ఇప్పుడు వివక్షకు తావు లేకుండా నవరత్నాల ద్వారా బీసీలకు అత్యధిక ప్రయోజనం దక్కుతోంది.

**అర్హతే ప్రామాణికంగా..**

కులమతాలు, రాజకీయాలకు అతీతంగా నవరత్నాల లబ్దిదారులను ప్రభుత్వం గుర్తించింది. రాజుకీయ జోక్యం, సిఫారసులకు తావులేకుండా అర్హతే ప్రామాణికంగా వైఎస్సార్ నవశకం ద్వారా నవరత్నాల పథకాలకు అర్హులను వలంటీర్ల ద్వారా గుర్తించారు. వివక్షకు తావులేకుండా అర్హులకు నేరుగా నగదు బదిలీ చేశారు. ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం నాలుగేళ్లలో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా అత్యధికంగా బీసీలకు రూ.1.56 లక్షల కోట్ల మేర లబ్ధి చేకూర్చింది. నేరుగా నగదు బదిలీ ద్వారా రూ.1.06 లక్షల కోట్లు లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయగా నగదేతర బదిలీ పథకాల ద్వారా రూ.49,404 కోట్ల మేర లబ్ధి కలిగింది. ఇళ్ల స్థలాల లబ్దిదారుల్లో అత్యధికంగా 16.70 లక్షల మంది బీసీలే ఉన్నారు. వైఎస్సార్ రైతు భరోసా కింద 25,09,251 మంది బీసీ రైతులకు రూ.13,891.63 కోట్లు జమ చేశారు. వైఎస్సార్ పెన్షన్ కానుక కింద 29,56,048 బీసీలకు రూ.35,720.70 కోట్ల మేర ఆర్థిక ప్రయోజనాన్ని చేకూర్చారు.

**ప్రతిసారి పెద్ద మనసు చాటారు**

రాజ్యాధికారం, సంక్షేమంలో సింహభాగం బీసీలకే కేటాయించడం సరికొత్త చరిత్ర. బీసీల విషయంలో సీఎం జగన్ ప్రతిసారి పెద్ద మనసు చాటుకుంటున్నారు. అన్ని పదవుల్లో బీసీలకు పెద్ద పీట వేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం పార్లమెంట్‌లో ప్రైవేట్ బిల్లు పెట్టిన ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీనే.

## 7న రాజ్యసభకు ఢిల్లీ సర్వీసుల బిల్లు.. అదేరోజు చర్చ, ఓటింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఈనెల 7వ తేదీ సోమవారంనాడు పెద్దల సభ ముందుకు రాబోతోంది. ఆర్డినెన్స్ స్థానే లోక్‌సభలో తీసుకువచ్చిన నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ (అమెండమెంట్) బిల్లు-2023 ఇప్పటికే విపక్ష సభ్యుల ఆందోళన, వాకౌట్ల మధ్య లోక్‌సభ ఆమోదం పొందింది. రాజ్యసభలో ఈ బిల్లు ఆమోదం పొందకుండా కేజ్రీవాల్ సారథ్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పటికే విపక్ష నేతల మద్దతు కూడగట్టింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ సర్వీసుల బిల్లును ఇటు అధికార పక్షం, ఇటు విపక్షాలు కీలకంగా తీసుకున్నాయి. రాజ్యసభ ముందు బిల్లు ప్రవేశపెట్టిన ప్రవేశపెట్టిన రోజే దీనిపై చర్చ, అనంతరం సాయంత్ర దీనిపై ఓటింగ్ నిర్వహించనున్నారు.

## ఇమ్రాన్‌ఖాన్ అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన్ను అరెస్టు చేశారు. పాక్ ప్రధాని హోదాలో ఆయన విదేశాలకు వెళ్లినప్పుడు వచ్చిన బహుమతులను తోషాఖానాలో జమచేయకుండా.. అక్రమంగా అమ్ముకుని, అవినీతికి పాల్పడ్డారనే అభియోగాలను సెషన్స్ కోర్టు జడ్జి హుమయూన్ దిలావర్ నిర్ధారించారు. గతేడాది ఆగస్టులో పాక్ జాతీయ అసెంబ్లీ స్పీకర్ రజా పర్వేజ్ అష్రఫ్.. తోషాఖానా కేసును నిర్ధారిస్తూ.. తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా పాక్ ఎన్నికల సంఘానికి(ఈసీపీ) విజ్ఞప్తి చేశారు. అదే ఏడాది సెప్టెంబరు 19న ఈసీపీ తన తీర్పును రిజర్వ్ చేయగా.. అక్టోబరు 21న ఇమ్రాన్‌ఖాన్ తప్పుడు ఆధారాలను సమర్పించినట్లు నిగ్గుతేల్చిం ది. నవంబరు 21న ఈసీపీ ఫిర్యాదు మేరకు ఇస్లామాబాద్ సెషన్స్ కోర్టు విచారణ చేపట్టింది. అప్పటి నుం చి ఈ కేసు విచారణ హైకోర్టు-సెషన్స్‌కోర్టులకు తిరిగింది. హైకోర్టు ఈనెల 2న ఈ కేసును సెషన్స్ కోర్టు కు తిప్పిపంపింది. అప్పటికే వాదోపవాదాలు పూర్తయిన నేపథ్యంలో.. శనివారం ఉదయం 8.30కు సెషన్స్ కోర్టు జడ్జి ఇమ్రాన్‌ను దోషిగా తేల్చారు. ఎన్నికల చట్టంలోని సెక్షన్ 174 ప్రకారం ఆయనకు మూడేళ్ల జైలుశిక్ష, లక్ష పాకిస్థానీ రూపాయల జరిమానా విధించారు.

## 7న రాజ్యసభకు ఢిల్లీ సర్వీసుల బిల్లు.. అదేరోజు చర్చ, ఓటింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఈనెల 7వ తేదీ సోమవారంనాడు పెద్దల సభ ముందుకు రాబోతోంది. ఆర్డినెన్స్ స్థానే లోక్‌సభలో తీసుకువచ్చిన నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ (అమెండమెంట్) బిల్లు-2023 ఇప్పటికే విపక్ష సభ్యుల ఆందోళన, వాకౌట్ల మధ్య లోక్‌సభ ఆమోదం పొందింది. రాజ్యసభలో ఈ బిల్లు ఆమోదం పొందకుండా కేజ్రీవాల్ సారథ్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పటికే విపక్ష నేతల మద్దతు కూడగట్టింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ సర్వీసుల బిల్లును ఇటు అధికార పక్షం, ఇటు విపక్షాలు కీలకంగా తీసుకున్నాయి. రాజ్యసభ ముందు బిల్లు ప్రవేశపెట్టిన ప్రవేశపెట్టిన రోజే దీనిపై చర్చ, అనంతరం సాయంత్ర దీనిపై ఓటింగ్ నిర్వహించనున్నారు.

## జ్ఞానవాపిలో త్రిశూలం

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగింది. కొన్ని విగ్రహ శకలాలను ఆవరణలోని వ్యర్థాల నుంచి సర్వే బృందం సేకరించింది. ఇన్నాళ్లూ సహాయ నిరాకరణ చేసిన అంజుమన్ ఇంతెజామియా మసీదు కమిటీ శనివారం నాటి సర్వేకి పూర్తిగా సహకరించింది. గతంలో ఇవ్వడానికి నిరాకరించిన పలు తాళాలను కూడా ఇచ్చింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సర్వేకు సహకరిస్తున్నామని ప్రకటించింది. ఇక, శుక్రవారం నిర్వహించిన సర్వేలో భాగంగా జ్ఞానవాపి ఆవరణలోని స్తంభాలు, గోడలు, గోపురాలపై ఉన్న గుర్తులను క్షుణ్ణంగా పరిశీలించారు. గోడలు, స్తంభాలపై చెక్కి ఉన్న స్వస్తిక్ చిహ్నం, గంట, పువ్వు వంటి ఆకారం, త్రిశూ లం బొమ్మలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను తీశారు. కాగా, జ్ఞానవాపి మసీదులో సర్వేకు ఆమోదం తెలుపుతూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే కోరుతూ ఇంతెజామియా మసీదు కమిటీ చేసిన విజ్ఞప్తిని సుప్రీం కోర్టు శుక్రవారం తోసిపుచ్చిన సంగతి తెలిసిందే.

# ఆర్టీసీ బిల్లుపై లొల్లి!

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన సందేహాలను లేవనెత్తుతూ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి వివరణలు కోరారు. ప్రభుత్వం తరఫున రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆయా అంశాలపై వివరణలు ఇస్తూ గవర్నర్ కార్యదర్శికి శనివారం లేఖ పంపారు. కానీ ఈ వివరణలతో గవర్నర్ సంతృప్తి చెందకపోవడం, పలు అంశాలపై పూర్తిస్థాయి స్పష్టత కోరడం, ఇదే సమయంలో ఆర్టీసీ ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి.. వారి ప్రయోజనం కోసమే తాను ప్రయత్నిస్తున్నట్టు చెప్పడం వంటివి తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వం సంతృప్తికరమైన సమాధానాలు ఇస్తే.. రెండు గంటల్లోనే బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి అనుమతిస్తానని గవర్నర్ పేర్కొన్నట్టు తెలిసింది. గవర్నర్ ఆదివారం ఉదయానికల్లా ఆర్టీసీ బిల్లుకు అనుమతిస్తే.. అసెంబ్లీ సమావేశాల చివరిరోజున సభలో ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకునే అవకాశాలు ఉన్నాయి.

రాష్ట్ర ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనంపై గత నెల 31న సీఎం కేసీఆర్ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ నెల 3 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కావడంతో.. ఈ సమావేశాల్లోనే బిల్లును ఆమోదించేలా ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసుకుంది. అయితే ఆర్టీసీ బిల్లు ఆర్థిక సంబంధిత అంశాలతో ముడిపడి ఉండటంతో, అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి గవర్నర్ అనుమతి కోసం ఈనెల 2న రాజ్‌భవన్‌కు పంపించింది. గవర్నర్ ఆ బిల్లును పరిశీలించి.. పలు సందేహాలు వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం నుంచి వివరణ కోరారు. దీంతో



ఆర్టీసీ ఉద్యోగులు, ప్రభుత్వంలో అలజడి మొదలైంది. గవర్నర్ కావాలనే బిల్లును ఆపారంటూ బీఆర్ఎస్ నుంచి రాజకీయ విమర్శలు వచ్చాయి. దీంతో కనీసం బిల్లును చదవనీయకుండా గవర్నర్‌పై ఒత్తిడి తీసుకొస్తున్నారంటూ బీజేపీ నేతలు ప్రతివిమర్శలకు దిగారు. మరోవైపు బిల్లుకు అనుమతి ఇవ్వాలంటూ ఆర్టీసీ కార్మికులు రాజ్‌భవన్‌ను ముట్టడించగా.. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని, వారి ప్రయోజనాల కోసమే ప్రభుత్వం నుంచి వివరణలు కోరానని గవర్నర్ తమిళిసై ప్రకటించారు. శనివారం రాత్రి తర్వాత కూడా ఈ సంక్షోభం కొనసాగుతూనే ఉంది.

## మణిపూర్‌లో మళ్లీ హింస

(మొదటి పేజీ తరువాయి)

కాపలా కాస్తుండగా చురాచంద్‌పూర్ నుంచి వచ్చిన కొందరు మిలిటెంట్లు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. దీంతో తండ్రీకొడుకులు, వారి పొరుగింటికి చెందిన మరో వ్యక్తి మృతి చెందినట్లు పోలీసు అధికారులు శనివారం ప్రకటించారు. కాగా, ఈ ఘటన జరిగిన వెంటనే శనివారం తెల్లవారుజామున క్వాక్టాలో పెద్ద సంఖ్యలో మైతేయి వర్గం వారు చురాచంద్‌పూర్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనకారులు, పోలీసుల మధ్య జరిగిన కాల్పుల్లో ఓ పోలీసు సహా ముగ్గురు వ్యక్తులకు గాయాలయ్యాయి. మరోవైపు స్థానికంగా పలువురు కుకీ వర్గానికి చెందినవారి ఇళ్లకు ఆందోళనకారులు నిప్పుబెట్టారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఇంఫాల్ తూర్పు, పశ్చిమ జిల్లాల్లో కర్ఫ్యూ సడలింపు సమయాన్ని కుదించారు. కాగా, తాజా హింసకు భద్రతా దళాల వైఫల్యమే కారణమని మణిపూర్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే రాజ్‌కుమార్ ఇమోసింగ్ ఆరోపించారు.

## మెడికల్ షాపుల పైకీ బుల్డోజర్!

నూహ్, చండీగఢ్: అటుఇటుగా వారం రోజులవుతున్నా.. హరియాణలో చెలరేగిన అల్లర్ల పర్యవసానాలు కొనసాగుతూనే ఉన్నాయి. అక్రమ నిర్మాణాలంటూ.. వరుసగా మూడో రోజూ కూల్చివేతలు చేపట్టింది ప్రభుత్వ యంత్రాంగం. నూహ్‌లో శనివారం బుల్డోజర్లతో ఏకంగా 24 మెడికల్, ఇతర దుకాణాలను పడగొట్టింది. వేర్వేరు ప్రదేశాల్లో ఇప్పటివరకు మొత్తం 50 నుంచి 60 నిర్మాణాలను ధ్వంసం చేసింది. కాగా, అరెస్టుల భయంతో ఓ వర్గానికి చెందిన చాలామంది పరారీలో ఉన్నారు. శనివారం ఉదయమే నూహ్‌లోని నల్హర్‌లో ఉన్న షహీద్ హసన్ ఖాన్ మేవాటీ ప్రభుత్వ వైద్య కళాశాల వద్దకు చేరుకున్న బుల్డోజర్లు.. భారీ పోలీసు భద్రత మధ్య దుకాణాల కూల్చివేత మొదలుపెట్టాయి. స్థానిక ఎమ్మెల్యే, సీఎల్పీ ఉప నేత అఫ్తాబ్ అహ్మద్ అడ్డుకునేందుకు యత్నించినా ఆగలేదు. వైద్య కళాశాల ప్రధాన ద్వారం ఎదురుగా కొన్నేళ్ల నుంచి ఉన్న ఈ దుకాణాల్లో అత్యధికం మెడికల్ షాపులే కావడం గమనార్హం. అయితే, వీటిని తొలగించాలని కోరుతున్నామని అధికారులు చెప్పారు. నూహ్‌లోనే కాక మరికొన్ని ప్రదేశాల్లోనూ అధికార యంత్రాంగం సమక్షంలో కూల్చివేతలు కొనసాగాయి. పాత తేదీలతో ఉన్న నోటీసులను చూపుతూ పేదల ఇళ్లు, దుకాణాలను పడగొడుతున్నారని.. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఇలా చేస్తున్నారని అఫ్తాబ్ ఆరోపించారు.

**బుల్డోజర్ కూడా పాలనలో భాగమే: విజ్**

నూహ్‌లో అల్లర్ల వెనుక పెద్ద ప్రణాళికే ఉందని హరియాణ హోం మంత్రి అనిల్ విజ్ పునరుద్ఘాటించారు. నిర్మాణాల కూల్చివేతపై మీడియా ప్రశ్నించగా బుల్డోజర్ చికిత్సలో భాగమంటూ స్పందించారు. కాగా, కొండపై నుంచి కాల్పులకు దిగడం, భవనాలపై రాళ్లు దొరకడాన్ని బట్టి చూస్తే పక్కా పథకం ప్రకారమే దాడికి దిగినట్లు స్పష్టమవుతోందన్నారు. "ఆందోళనకారులు ప్రతి ఒక్కరి చేతిలోనూ లాఠీలున్నాయి. వారికసలు ఆయుధాలు ఎక్కడివి? ఎవరో సమకూర్చి ఉంటారు. మేం లోతుగా దర్యాప్తు చేస్తాం" అని తెలిపారు. అల్లర్లతో సంబంధం ఉన్న 202 మందిని అరెస్టు చేసి 80 మందిపై పీడీ చట్టం ప్రయోగించినట్లు చెప్పారు.

# రాహుల్ గాంధీ గారిపై పరువు నష్టం జైలుశిక్ష కేసులో సుప్రీంకోర్టు స్టే



▸▸ సుప్రీం స్టేతో పునరుద్ధరణ కానున్న పార్లమెంటు సభ్యత్వం

▸▸ సత్యమేవ జయతే అంటూ అడ్డగూడూరులో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**అడ్డగూడూర్,,(సమ సమాజం):** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి సూరత్ కోర్టు విధించిన రెండు సంవత్సరాల జైలు శిక్షను సుప్రీంకోర్టు నిలిపివేసింది. ఈ సందర్భంగా అడ్డగూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొని బాణసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ గారిపై అప్రాజస్వామికంగా బిజెపి పెట్టిన కేసుపై సుప్రీం ఇచ్చిన తీర్పు చారిత్రాత్మక ఘట్టం అని పేర్కొన్నారు. అదానిని ప్రశ్నించినందుకే మోదీ కక్షపూరితంగా రాహుల్ గాంధీ గారిని అధికారిక నివాసం నుంచి ఖాళీ చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా సుప్రీంకోర్టు తిప్పికొడుతూ స్టే ఇవ్వడం బిజెపికి చెంపపెట్టు సమాధానం అయిందన్నారు. నియంత బిజెపి కుట్రలు చేసినా చివరకు న్యాయమే గెలిచిందని రాహుల్ గాంధీ నిజాయితీని దేశ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ గారిపై అధికార మధంతో బిజెపి పాల్పడే కక్షపూరిత చర్యలు సరికావని మండిపడ్డారు. నియంత బిజెపి పాలన నశించాలి, మోదీ డౌన్ డౌన్ అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు మారిశెట్టి మల్లేష్, కడారి రమేష్, నాగులపల్లి రమేష్, బైరెడ్డి సందీప్ రెడ్డి, గడ్డం సోమన్న, నాగులపల్లి బీరప్ప, %చీూఖ×% నాయకులు అలుగుబెల్లి సాయి రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు మందుల వెంకటేష్, బండి మహేష్, మేకల తరుణ్, కప్పల శ్రీకాంత్, చిప్పలపల్లి నవీన్, కత్తుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఆర్ పి ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



**మద్దిరాల , (సమ సమాజం):** ఆగస్టు మూడో వారంలో జరగబోయే చలో హైదరాబాద్ విశ్వరూప మహాసభను మాదిగ మరియు మాదిగ ఉపకులాల సన్నద్ధం చేస్తూ, మునుపెన్నడూ లేని రీతిలో విజయవంతం చేయుటకు సమాయత్తం చేయటంలో భాగంగా గ్రామస్థాయి నుండి కమిటీల పునర్నిర్మాణ ప్రక్రియను చేపట్టడం జరిగింది. జిల్లా ఎం.ఆర్.పి. ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము అంజయ్య, నూతనకల్ ఎం ఆర్ పి ఎస్ మండల ఇన్చార్జి రాంపాక విజయకుమార్, మద్దిరాల మండల ఎం ఆర్ పి ఎస్ ఇంచార్జి మురగుండ్ల వీరయ్య, సమక్షంలో మామిండ్ల మడవ గ్రామంలో గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అంజయ్య మాట్లాడుతూ 29 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా సాగుతున్నటువంటి ఉద్యమంలో ప్రభుత్వాలు ఇంకనూ మాదిగలను మోసం చేస్తూనే ఉన్నాయి, ఇక ఉపేక్షించేది లేదంటూ పాలక ప్రతిపక్షాలకు దిమ్మ తిరిగే విధంగా హైదరాబాద్ విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని కమిటీ సభ్యులను మరియు గ్రామస్తులను కోరారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఏర్పుల గణేష్, ఉపాధ్యక్షులుగా నవీల రాము ప్రధాన కార్యదర్శిగా సిరిపంగా ఏడుకొండలు, సహాయ కార్యదర్శి కోశాధికారిగా నరసింహ విజయేందర్ ను గౌరవ సభ్యులుగా నవిల మల్సూరు, రాము గణేష్ అశోక్ లను ఎన్నుకున్నారు.

## నూతన తహసీల్దార్ కు శాలువాతో సన్మానం చేసిన బిఆర్ఎస్ అడ్డగూడూర్ మండల యువత

**అడ్డగూడూర్ ,(సమ సమాజం):** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ శేషగిరిరావు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసిన అడ్డగూడూర్ మండల యువత బిఆర్ఎస్ మండల యువ నాయకులు పరమేష్ గూడెపు, తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలెంల అరవింద్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు పయ్యావుల రమేష్, బిఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షుడు గూడెపు నరేష్, బిఆర్ఎస్ మండల యువ నాయకులు తాడోజు లక్ష్మణాచారి, సుంకరబోయిన అఖిల్ యాదవ్, మేకల ప్రవీణ్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నేతలకే బీసీ బందు మంజూరు

▸▸ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్

**మునుగోడు (సమ సమాజం):** అధికార పార్టీ ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు సూచించిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు బీసీ లక్ష రూపాయల పథకం అధికారులు మంజూరు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్ ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో బీసీలను మభ్యపెట్టేందుకే బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ బందు పథకాన్ని తెరపైకి తెచ్చిందన్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న బీసీల అందరికీ వరుస క్రమంలో బీసీ లక్ష రూపాయల పథకాన్ని కి ఎంపిక చేయాలన్నారు అధికారులు అధికార పార్టీ నాయకులకు లొంగకుండా బీసీ బంధు పథకాన్ని అర్హులైన వారందరికీ పారదర్శకంగా అందించాలన్నారు. అలాగే రైతు రుణమాఫీని విడతల వారీగా కాకుండా ఏకకాలంలో మాఫీ చేయాలని, లక్ష రూపాయలతో పాటు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులకు వడ్డీ భారం పడిందని, లక్ష రూపాయలు రుణమాఫీ తో పాటు ఇప్పటివరకు రైతులకు భారమైన వడ్డీని కూడా ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు.

## సమసమాజం పత్రికపై విషం చిమ్ముతున్న చల్లమల్ల

# బ్లాక్‌మెయిలింగ్ అంటూ విష ప్రచారం



## మానవ హక్కుల కమీషన్‌లో ఫిర్యాదు




- సమసమాజం దిన పత్రిక మనుగడకు దెబ్బ తీసే కుట్ర
- పృధ్విరాజ్ పై కక్షసాధింపు చర్యలు చేపడుతున్న చల్లమల్ల
- స్వేచ్ఛకు భంగం కలిగించిన వారిపై న్యాయపోరాటం చేస్తాం
- ఇటివల నల్లగొండ ఎస్పీకి ఫిర్యాదు
- కేసు నమోదు జాప్యంతో మానవ హక్కుల కమీషన్‌ను ఆశ్రయించిన సమసమాజం పత్రిక సంపాదకులు పృధ్విరాజ్.జి

**హైదరాబాద్, ఆగస్టు 5 (సమ సమాజం):** ఇటీవల జర్నలిస్టు పృధ్విరాజ్‌పై బెదిరిం పులకు, దూషనలకు పాల్పడిన టి.పిసి సి ప్రధాన కార్య దర్శి చల్లమల్ల కృష్ణా రెడ్డిపై నల్లగొండ ఎస్పీ కార్యలయ ంలో ఎస్పీకి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. అయితే ఇప్పటి వరకు కేసు నమోదు కాకపోవడం, పొలిటికల్ ఒత్తిడుల కారణంగా జాప్యం జరుగుతు ందా అనే అనుమానాలు వ్యక్తమౌ తున్నాయి. అయితే పత్రికా సంపాద కుడైన పృధ్విరాజును కులం పేరుతో దూషించడమే కాకుండా చంపుతానని బెదిరించిన చల్లమల్లపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేసు నమోదు కావడం లేదు. దీనితో శనివారం మానవ హక్కుల కమీషన్‌ను అశ్రయి ంచగా కేసును తెలంగాణ మానవ హక్కుల కమీషన్ స్వీకరించింది. ఈ సందర్భంగా సమాసమాజం పత్రిక ఎడిటర్ పృధ్విరాజ్ మాట్లాడుతూ ఎడిటర్‌గా రాష్ట్ర సమకాలిన రాజకీ యాలపై వార్తా కథనాలను ప్రచురి ంచినందుకు చల్లమల్ల కృష్ణారెడ్డి అనే నేత నాపై కక్షగట్టి దుష్ప్రచారం చేయడమే కాకుండా దూషనలు, బెది రింపులకు పాల్పడుతున్నాడని అన్నారు. ఇలాంటి బెదిరింపులు ఎన్ని ఎదురైనా వెనకడుగు వేయకుండా ముందుకు వెళ్తానని అన్నారు. ఇప్పటికే అనేక రకాలుగా పరువు ప్రతిష్టలకు భంగం కలిగించే విధంగా వివిధ రకాలుగా తన అనుచరుల చేత వసూల్‌రాజా అంటూ పోస్టు పెట్టించి ఇబ్బందులకు గురి చేశాడని, అయినా మనస్థైర్యం కోల్పో నని, ఎన్ని ఆటంకాలు సృష్టించినా ధైర్యంగా సమస్యలను ఎదుర్కనే సత్తా ఉందని అన్నారు. న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని అన్నారు. నికార్సైన జర్నలిస్టులు తలదించుకునే పని జర్నలిస్టు పృధ్విరాజ్ ఎప్పుడు చెయ్యడని అన్నారు. ఎవ్వరి దగ్గర ఎంగిలి మెతుకులు తినే రకం కాదని అన్నారు. ఇకపై సమసమాజం పత్రికలో ఎప్పటిలానే ప్రచురణలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## గ్రామపంచాయతీ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని ఒంటి కాలుపై నిరసన

**కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్**

**చండూర్ ,(సమ సమాజం):** మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కనీస వేతనం జి.ఓ నెం. 60 ప్రకారం 19,500 నిర్ణయించాలని కేవీపీస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల 31 రోజు సమ్మె సందర్భంగా కార్మికులకు మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంటి కాలుపై నిరసన వ్యక్తం చేయడం జరిగిందని, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించి 11వ పిఆర్సి లో నిర్ణయించిన మినిమం బేసిక్స్ వేతనంగా చెల్లించాలని అన్నారు. జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, ప్రమాద బీమా పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని, ప్రమాదం జరిగి మరణించిన కార్మికుని కుటుంబానికి 10 లక్షల నష్ట పరిహారాన్ని ప్రభుత్వం చెల్లించాలని అన్నారు. వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ తో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మోగుదాల వెంకటేష్, తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ చండూరు అధ్యక్ష కార్యదర్శులు ఏర్పుల సైదులు, నాంపల్లి శంకర్, మల్లయ్య, దోటి సునిత, ఏడుకొండలు, మరియమ్మ, పరమేష్, వెంకన్న, సైదులు, గడ్డం భిక్షం, దోటి సుజాత, నర్సయ్య, అంజయ్య, పి.సైదులు, లచ్చయ్య, చంద్రయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి లోకానికి అండగా ఉన్నందుకు గ్రూప్-2 విద్యార్థుల హర్షం.. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కి కృతజ్ఞతాభినందనలు తెలిపిన గ్రూప్.2 విద్యార్థులు.

**ఎల్బీనగర్ ,(సమ సమాజం):** నిన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గ్రూప్-2 పరీక్ష వాయిదా వేయాలని గౌరవ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన శాసనసభ సమావేశంలో సీఎం కేసీఆర్ ని కోరడం జరిగింది.గ్రూప్ 2 పరీక్ష ఆగస్టు నందు ఉండగా,సెప్టెంబర్ నందు జూనియర్ లెక్షరర్స్,పాలిటెక్నిక్ కాలేజ్ లెక్షరర్స్ పరీక్షలు దగ్గర,దగ్గరగా ఉన్నాయని,సిలబస్ లు వేరువేరుగా ఉండటం మూలంగా గ్రూప్ 2 పరీక్షను అక్టోబర్ మాసానికి వాయిదా వేయాలని కోరిన నేపథ్యంలో ఈ రోజు పలువురు గ్రూప్ 2 విద్యార్థులు శాసనసభ్యులు సుధీర్ రెడ్డి కార్యాలయంలో వారిని కలిసి కృతజ్ఞతాభిమానాలు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మా యొక్క సమస్యలు అసెంబ్లీ నందు ప్రస్తావించి మా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీరు అండగా నిలిచారని సంతోషం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో కూడా విద్యార్థుల లోకానికి మీరు అండగా ఉండాలని కోరారు.విద్యార్థిలోకం సైతం మీకు



అండగా ఉంటుందని తెలిపారు.అనంతరం వారు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని సన్మానించారు.మరోసారి ఇట్టి విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మాకు న్యాయం చేయాలని కోరారు.దానికి స్పందించిన సుధీర్ రెడ్డి తప్పకుండా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తన వంతు ప్రయత్నం చేస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు.

## సమస్యల సాధనకై కలెక్టరేట్ ముందు ఏఎన్ఎం ల ధర్నా

▸▸ ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేయాలి

▸▸ వ్రాత పరీక్ష లేకుండా రెగ్యులరైజ్ చేయాలి

▸▸ రెండవ ఏఎన్ఎం అసోసియేషన్ జిల్లా నాయకురాళ్ళ డిమాండ్




**జగిత్యాల,(సమ సమాజం):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చి 9 ఏళ్ళు దాటినా ఈవిషయాన్ని పట్టించుకోవడం లేదని తెలంగాణ ఉమేన్ ఏఎన్ఎమ్ఓ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాండ్ల మధురిమ, పడాల మమతలు మండిపడ్డారు. రెండవ ఏఎన్ఎం ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో 3 వేల మందిని అరెస్ట్ చేసినందుకు నిరసనగా జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ముందు మధురిమ, మమత ల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మధురిమ, మమతలు మాట్లాడుతూ గత 16 ఏళ్లుగా ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఒకటవ ఏఎన్ఎం లకు సమానంగా విధులు నిర్వహిస్తున్న, ఉద్యోగ భద్రత లేదని,మమ్మల్ని ఎన్హెచ్ఎం, కాంట్రాక్ట్ ఉద్యోగులని చిన్న చూపు చూస్తున్నారని వాపోయారు. కోవిడ్ సమయంలో కుటుంబాలకు దూరంగా ఉండి సేవాలాందించామని, వివిధ రకాల వైద్య సేవలు అందిస్తున్న మమ్మల్ని ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. మా జీతాలను ఇప్పుడున్న కనీస జీవన వ్యయాన్ని పరిగణలోకి తీసుకుని ఎంపిహెచ్డబ్ల్యూ ( మెల్ )లతో సమానంగా వేతనాలు చెల్లించాలని మధురిమ, మమతలు కోరారు. ఏలాంటి వ్రాత పరీక్ష లేకుండా మా ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ పద్ధతినా పనిచేసిన జూనియర్ లెక్చరర్లను, విఆర్ఏ లు, ఆర్టీసీ ఉద్యోగులను పర్మినెంట్ చేసిన మాదిరిగా మమ్మల్ని పర్మినెంట్ చేసి మా కుటుంబాలను ఆదుకోవాలని మధురిమ, మమతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కొత్తగా ఏఎన్ఎం ల నియామకం కోసం విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేసి మా సర్వీస్ క్రమబద్ధికరించాలన్నారు. అలాగే యూరోబిన్ కమిషన్ పేరుతో నియామకమైన ఏఎన్ఎం లకు 5 నెలలుగా వేతనాలు లేకజగిత్యాల జిల్లాలో 19 మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంటనే జీతాలు చెల్లించాలని మీడిదొడ్డి కోమల ప్రభుత్వాన్ని కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి సూచనల మేరకు సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోంద్ర రాంచంద్రారెడ్డి నిరసనలో పాల్గొని ఏఎన్ఎం లకు సంఘీభావం తెలిపారు. అనంతరం అధికారులకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. నిరసన కార్యక్రమంలో సాధుల వసంత, వంగల నీరజ, నేరెళ్ల శోభారాణి, విజయ అరుణ కుమారి, మంద స్వరూప, శిరీష, మేరీ,లక్ష్మీ, మీడిదొడ్డి కోమల, లావణ్య, లత, మల్లీశ్వరి, పూల, కళావతి, సునీత, చిలుకమ్మ, నీరజ, వసంత,సుప్రియ,గణిత, రాజ్యలక్ష్మి, శ్రీశైల తదితరులు పాల్గొన్నారు.

# బ్యాటింగ్‌లో రాణిస్తేనే..

**నేడు విండీస్‌తో భారత్ రెండో టీ20**

**రాత్రి 8 గంటల నుంచి డీడీ స్పోర్ట్స్‌లో**

ప్రావిడెన్స్ (గయానా): ఐదు టీ20ల సిరీసను భారత్ అనూహ్యంగా ఓటమితో ఆరంభించింది. బౌలర్ల రాణింపు ఎలా ఉన్నా.. స్టార్లతో కూడిన బ్యాటింగ్ లైనప్ స్లో పిచ్‌పై ఆడేందుకు తంటాలు పడింది. ఒక్క బౌండరీ తేడాతో ఓటమి పాలైంది. డెత్ ఓవర్లలో తడబాటు జట్టు ఫలితాన్ని మార్చింది. ఈ నేపథ్యంలో ఆదివారం వెస్టిండీసతో రెండో మ్యాచ్‌లో ప్రతీకారం కోసం భారత జట్టు బరిలోకి దిగబోతోంది. అటు స్వల్ప స్కోరును కాపాడుకునే క్రమంలో ఆఖరి బంతి వరకు విండీస్ బౌలర్లు పట్టు వదల్లేదు. చకచకా వికెట్లు తీస్తూ ఒత్తిడిలోకి నెట్టారు. కానీ పొట్టి ఫార్మాట్‌లో అదరగొట్టే విండీస్ బ్యాటర్లు పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. నేటి మ్యాచ్‌లో బ్యాటింగ్ విభాగం కూడా సత్తా చూపితే భారత్‌కు సవాల్ తప్పదు. గిల్ వైపే మొగ్గు: తొలి మ్యాచ్‌లో బ్యాటింగ్ ఆర్డర్ వైఫల్యంతోనే భారత్ విజయం చేజారింది. అందుకే ఈ మ్యాచ్‌లో కెప్టెన్ హార్దిక్ పాండ్యా, వైస్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తమ ఆటతో పాటు జట్టు బ్యాటింగ్ కూడా మెరుగుపడాలని భావిస్తున్నారు. ఇషాన్, సంజూ శాంసన్, గిల్ ఓ భారీ ఇన్నింగ్స్‌తో ఆత్మవిశ్వాసాన్ని ప్రోదిచేసుకోవాల్సిన అవసరం ఉంది. అలాగైతేనే వన్డే వరల్డ్‌కప్ బెర్త్‌పై ఆశలుంటాయి. ఐపీఎల్ అనంతరం ఒక్కసారిగా గిల్ వెనుకబడ్డాడు. డబ్ల్యూటీసీ ఫైనల్ నుంచి ఇప్పటి వరకు ఆడిన తొమ్మిది ఇన్నింగ్స్‌లో ఓసారి మాత్రమే 50ం స్కోరు సాధించాడు. అయితే తనను పక్కకు తప్పించే ఆలోచన టీమ్ మేనేజ్‌మెంట్‌కు లేదు. దీంతో యశస్వీ జైస్వాల్ బెంచీకే పరిమితమయ్యే చాన్స్ ఉంది. తిలక్ వర్మ మాత్రం అరంగేట్రాన్ని అద్భుతంగా వినియోగించుకున్నాడు. టెయిలెండర్ల నుంచి ఏమాత్రం సహకారం లేకపోవడం జట్టును ఆందోళనపరిచే విషయం. బౌలింగ్ విభాగంలో ఇద్దరు స్పిన్నర్లు చాహల్, కుల్దీప్ అదరగొట్టారు. పేసర్లు అర్ష్‌దీప్, ముకేశ్ సత్తా చాటారు. ఆల్‌రౌండర్ కోటాలో అక్షర్‌కు చోటు ఖాయమే. జోష్‌లో విండీస్: వన్డే, టెస్టు



ఫార్మాట్‌కన్నా విండీస్ జట్టు టీ20ల్లో అత్యంత పటిష్ఠంగా కనిపిస్తుంటుంది. విశ్వవ్యాప్త ఫ్రాంచైజీ క్రికెట్‌లో వీరిదే హవా. అందుకే ఈ సిరీసలో విండీసను ఎదుర్కోవడం భారత్‌కు సవాలే. తొలి మ్యాచ్‌లో కింగ్, పూరన్, పావెల్ మాత్రమే చెలరేగారు. హెట్‌మయెర్, మేయర్స్, షెఫర్డ్ కూడా బ్యాట్ ఝుళిపిస్తే భారీ స్కోరు కష్టం కాబోదు. బౌలింగ్‌లో హోల్డర్, మెక్‌కాయ్, షెఫర్డ్, హొసేన్ పరుగులను కట్టడి చేయడంలో సఫలమయ్యారు.

**జట్లు (అంచనా)**

**భారత్:** గిల్, ఇషాన్, సూర్యకుమార్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా (కెప్టెన్), సంజూ శాంసన్, అక్షర్, కుల్దీప్, చాహల్, అర్ష్‌దీప్, ముకేశ్ కుమార్.

**వెస్టిండీస్:** మేయర్స్, కింగ్, చేజ్/చార్లెస్, పూరన్, హెట్‌మయెర్, పావెల్ (కెప్టెన్), హోల్డర్, షెఫర్డ్, హొసేన్, జోసెఫ్, మెక్‌కాయ్.

**పిచ్, వాతావరణం**

ఈ పిచ్ కూడా స్పిన్నర్లకు సహకరించవచ్చు. అలాగే ఉదయం పూట వర్షంతో మ్యాచ్‌కు కాసేపు అంతరాయం కలిగే అవకాశం లేకపోలేదు.



# అదితి అదరహో..

బెర్లిన్ (జర్మనీ): అత్యంత పిన్న వయసులో వరల్డ్ చాంపియన్ టైటిల్ సొంతం చేసుకున్న ప్రపంచ తొలి ఆర్చర్‌గా అదితీ గోపీచంద్ స్వామి చరిత్ర సృష్టించింది. వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో శనివారం జరిగిన పోటీల్లో భారత ఆర్చర్లు వ్యక్తిగత విభాగాల్లో పసిడి పతకాలతో అదరగొట్టారు. అలాగే తెలుగ మ్మాయి వెన్నం జ్యోతి సురేఖ కాంస్యం అందుకుంది. కాంపౌండ్ మహిళల వ్యక్తిగత విభాగం ఫైనల్లో 17 ఏళ్ల అదితి, పురుషుల్లో 21 ఏళ్ల ఓజాస్ ప్రవీణ్ విజేతలుగా నిలిచి, నయా వరల్డ్ చాంపియన్లుగా అవతరించారు. శుక్రవారం ముగిసిన టీమ్ ఈవెంట్‌లో జ్యోతి సురేఖ, అదితి, పర్ణీత్ కౌర్ బృందం వరల్డ్ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు తొలి స్వర్ణం అందించిన సంగతి తెలిసిందే. కాగా రెండు నెలల కిందట వరల్డ్ జూనియర్ చాంపియన్ టైటిల్ సొంతం చేసుకున్న అదితి, ఇప్పుడు ఏకంగా సీనియర్ కేటగిరీలోనూ విశ్వవిజేతగా ఆవిర్భవించింది. దీంతో అదితి డబుల్ వరల్డ్ చాంపియన్‌గా నిలిచినట్టయింది. ఉత్కంఠ భరితంగా జరిగిన ఫైనల్లో ఆరో సీడ్ అదితి 149-147 స్కోరుతో మెక్సికో ఆర్చర్ ఆండ్రియా బెక్రానో ఓడించి పసిడి పతకం సొంతం చేసుకుంది. అంతకుముందు సెమీఫైనల్లో సహచరి, రెండో సీడ్ జ్యోతి సురేఖపై 149-145 స్కోరుతో అదితి నెగ్గింది. ఇక.. తర్వాత జరిగిన కాంస్య పతక పోరులో సురేఖ 150కి 150 సాధించి, తృతీయ స్థానంలో నిలిచి మెడల్ కైవసం చేసుకుంది. ఓవరాల్‌గా వరల్డ్ చాంపియన్‌షిప వ్యక్తిగత విభాగంలో సురేఖకు ఇది మూడో పతకం. 2019లో కాంస్యం సాధించిన సురేఖ, 2021లో రజతంతో మెరిసింది.

# శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి.**

**- జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**

**జగిత్యాల టౌన్,(సమ సమాజం):** గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని డిఎస్పి వెంకట స్వామి అన్నారు. జిల్లా ఎస్పీ భాస్కర్ ఆదేశాల మేరకు డిఎస్పి వెంకటస్వామి ఆద్వర్యంలో జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని మోతే గ్రామంలో శనివారం ఉదయం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ స్థానిక ప్రజలతో మట్లాడుతూ ప్రజల రక్షణ గురించి ప్రజల లో భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి, ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు.గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, నేర రహిత గ్రామలుగా చేయలనే జిల్లా ఎస్పీ ఉద్దేశ్యం తోనే ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎలాంటి పేపర్లు లేని, సరైన నంబర్ ప్లేట్స్ లేని 22 వాహనాలు సీజ్ చేయడం జరిగింది అని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వారి వాహనాలకు ఆర్ సి, ఇన్సూరెన్స్, మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు.ఎలాంటి పత్రాలు లేని వాహనాలు నడపవద్దని నడిపేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సూచించారు. పాత వాహనాలు కొనేటప్పుడు డాక్యుమెంట్స్ చెక్ చేసుకుని కొనాలని డాక్యుమెంట్స్ లేని వాహనాలను కొనుగోలు చేయవద్దని అన్నారు. ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే పోలీసుల కు ఫోన్ చేయాలని లేదా డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు



చేపడతాం అన్నారు.దతనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుముఖం పట్టడం తో పాటు ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని అన్నారు. కార్యక్రమం తరుచుగా నిర్వహిస్తామని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు అయినా గాంజా రవాణా, విక్రయాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరాల సంఖ్య ఎక్కువైందని వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ యొక్క కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కి సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఐ అరిఫ్ అలీ ఖాన్, ఎస్.ఐ లు ఏ ఎస్ ఐ లు, హెడ్ కానిస్టేబుల్,కానిస్టేబుల్ , డిస్ట్రిక్ట్ గార్డ్ సిబ్బంది, హోమ్ గార్డ్స్ పాల్గొన్నారు

# అండగా ఉంటాం ఆపద వస్తే ఆదుకుంటాం

**ఆపరేషన్ నిమిత్తం కమ్మ సంఘం ఆర్థిక సహాయం**

**బాధిత కుటుంబానికి 5.31 లక్షలు అందజేత**

**బాధిత కుటుంబానికి భరోసా కల్పించిన కమ్మ సంఘం**

**ఆలమూరు,(సమ సమాజం):** ఆలమూరు మండలం చింతలూరు గ్రామానికి చెందిన గన్ని శివదుర్గప్రసాద్ చింతలూరు శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేదంలో సూపర్వైజర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శివదుర్గప్రసాద్ కి భార్య, మూడు సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. రెక్కాడితే గాని డొక్కాడని జీవితాలు వారివి...ఈ క్రమంలో రెండు నెలల క్రితం ఉన్నట్టుండి శివదుర్గాప్రసాద్ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. దీంతో హుటాహుటిన రాజమండ్రి బొల్లినేని హాస్పిటల్ లో వైద్య పరీక్షలు నిర్వహించగా వెన్నుపూస వాపు కారణంగా రెండు కాళ్లు పనిచేయడం లేదని మెరుగైన వైద్యం అందించాలని వైద్యానికి సుమారు పది లక్షలు వరకు ఖర్చవుతుందని వైద్యులు వెల్లడించారు. చేతిలో చిల్లిగవ్వ లేదు సకాలంలో వైద్యం చేయించకపోతే ప్రాణానికి ప్రమాదమని తెలియడంతో ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లో ఉన్న ఆ కుటుంబానికి కొత్తపేట నియోజకవర్గ కాకతీయ కమ్మ మహాజన సేవా సంఘం మేమున్నామంటూ ముందుకు వచ్చింది. తక్షణ సహాయంగా కొంత నగదును అందజేశారు. కొత్తపేట నియోజకవర్గ కమ్మ సంఘం గౌరవ అధ్యక్షులు వంటిపల్లి పాపారావు ముందుగా ఆ కుటుంబానికి 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అలగే అందరూ తోచిన సహాయం చేయాలంటూ కమ్మ సంఘం వాట్సప్ గ్రూపులో ఆ కుటుంబం పడుతున్న ఇబ్బందులను తెలియపరిచారు. చింతలూరు కమ్మ సంఘం పెద్దలు విశేష కృషి చేసి చింతలూరు గ్రామ కమ్మ సంఘం సభ్యుల నుండి నగదు సేకరించారు. అలాగే వంటిపల్లి పాపారావు కుమార్తె వంటిపల్లి సాహిత్య వారి ఫ్రెండ్స్, కుటుంబ సభ్యుల సహాయంతో పెద్ద మొత్తంలో నగదు సేకరించారు. కొత్తపేట నియోజకవర్గం కమ్మ సంఘం సభ్యులు, ప్రముఖులు, పెద్దలు, యువకులు అందరూ స్పందించి వారికి తోచిన సహాయాన్ని అందించారు. ఇలా సమకూర్చిన మొత్తం 5,31,500 రూపాయలను శనివారం కాకతీయ కమ్మ మహాజన సేవా సంఘం గౌరవ అధ్యక్షులు వంటిపల్లి పాపారావు ఆధ్వర్యంలో ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు. మునుముందు ఏ విధమైన అవసరం వచ్చినా సంఘం వెన్నంటే ఉంటామని భరోసా ఇచ్చారు. కమ్మ సంఘం ద్వారా చేసిన సహాయానికి ఆ కుటుంబం కన్నీటి పర్యంతమై పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకునేందుకు సహాయపడిన ప్రతి ఒక్కరికి ఆ కుటుంబ సభ్యులు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. గన్ని శివదుర్గప్రసాద్ కుటుంబాన్ని ఆదుకునేందుకు మొదటగా స్పందించి తనవంతు సహాయం అందించడమే కాకుండా సంఘంలో ఉన్న సభ్యులను చైతన్యవంతులను చేయడంలో ప్రధాన పాత్ర పోషించిన పాపారావు ను ఈ సందర్భంగా చింతలూరు కమ్మ సంఘం పెద్దలు ఘనంగా సన్మానించారు.

# ఫైనల్లో ప్రణయ్

**ఆస్ట్రేలియన్ ఓపెన్ సెమీస్‌లో రజావత్‌పై గెలుపు**



సిడ్నీ: భారత స్టార్ షట్లర్ హెచ్ఎస ప్రణయ్ ఆస్ట్రేలియన్ ఓపెన్ సూపర్ 500 టోర్నీలో జోరు కొనసాగిస్తూ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. శనివారం జరిగిన పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో 31 ఏళ్ల ప్రణయ్ 21-18, 21-12 స్కోరుతో సహచర ఆటగాడు ప్రియాన్షు రజావత్‌పై విజయం సాధించాడు. ఆదివారం జరిగే టైటిల్ పోరులో చైనాకు చెంది వెంగ్ హాంగ్ యాంగ్‌తో ప్రణయ్ అమీతుమీ తేల్చుకుంటాడు. గత మేలో వాంగ్‌పై విజయంతోనే ప్రణయ్ మలేసియా మాస్టర్స్ టైటిల్ నెగ్గాడు. క్వార్టర్‌ఫైనల్లో ప్రపంచ రెండో ర్యాంకర్ ఆంథోనీ సినిసుకను చిత్తు చేసిన ఆత్మవిశ్వాసంతో..రజావత్‌పై పోరులో ప్రణయ్ విజృంభించాడు. తొలి గేమ్‌లో స్కోరు 7-7తో సమంగా ఉన్న దశలో రజావత్ పదేపదే తప్పులు చేయడంతో విరామానికి ప్రణయ్ రెండు పాయింట్లు ముందంజలో నిలిచాడు. అనంతరం ర్యాలీలతో అదరగొట్టిన రజావత్ నాలుగు పాయింట్లు చేజిక్కించుకున్నాడు. ఆ తర్వాత స్కోరు 18-18 అయింది. కానీ స్మాష్‌లతో విరుచుకుపడిన ప్రణయ్ గేమ్‌ను ముగించాడు. రెండో గేమ్‌లోనూ రజావత్ అనవసర తప్పిదాలను సొమ్ము చేసుకున్న ప్రణయ్ 5-2తో ఆధిక్యంలో నిలిచాడు. తర్వాత స్కోరు 7-7తో సమమైంది. అయితే బ్రేక్‌నుంచి ప్రణయ్ తిరిగి వచ్చాక రజావత్‌కు చాన్స్ ఇవ్వకుండా గేమ్‌ను, మ్యాచ్‌ను కైవసం చేసుకున్నాడు.

# మళ్లీ అలనాటి ఆటగాళ్ల ఆట..

# ఈ సారి బరిలో పాకిస్థాన్!



హైదరాబాద్: సచిన్ కళాత్మక కవర్ డ్రైవ్‌లు... యువరాజ్ సింగ్ ధనాధన్ సిక్స్‌లు.. పఠాన్ సూపర్ స్వింగర్లు.. వాయువేగంతో దూసుకెళ్లే మునాఫ్ పటేల్, హర్భజన్ సింగ్ బంతులు.. పక్షిలా ఎగిరి బంతిని అందుకునే సురేశ్ రైనా ఫీల్డింగ్ మెరుపులు.. ఇవన్నీ మధుర జ్ఞాపకాలు..! అభిమానుల మదిలో చెరగని ముద్రవేసిన ఇలాంటి అపురూప దృశ్యాలు మరోసారి కళ్ల ముందు సాక్షాత్కారం కానున్నాయి..! క్రికెట్‌కు వీడ్కోలు పలికిన మహామహులు మరోసారి మైదానంలో తలపడేందుకు సిద్ధమయ్యారు...! వయసు మీద పడ్డా రెట్టించిన ఉత్సాహంతో పోటీకి సై అనను న్నారు..! తమ ఆటతో క్రికెట్‌కే వన్నె తెచ్చిన ఆటగాళ్లు.. మరోసారి పొట్టి ఫార్మాట్‌లో పోటీ పడనున్నారు..! రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో నిర్వహిస్తోన్న ఈ టోర్నీ మూడో సీజన్‌కు రంగం సిద్ధమైంది. గత రెండు సీజన్లు భారత్ వేదికగా జరగ్గా.. మూడో సీజన్ ఇంగ్లండ్ వేదికగా నిర్వహించనున్నారు. ఈ సారి పాకిస్థాన్ లెజెండ్స్ టీమ్ కూడా బరిలోకి దిగనుంది. తొలి రెండు సీజన్లు భారత్‌లో జరగడంతో పాకిస్థాన్ బరిలోకి దిగలేదు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు సరిగా లేకపోవడంతో పాకిస్తాన్ జట్టు భారత్‌కు రాలేకపోయింది. ఈ సారి ఆ సమస్య లేకుండా మూడో సీజన్‌ను ఇంగ్లండ్ వేదికగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సీజన్‌లో మొత్తం 9 జట్లు పాల్గొననున్నాయి. త్వరలోనే ఈ టోర్నీషెడ్యూల్‌ను ప్రకటించనున్నారు. అక్టోబర్ 5 నుంచి భారత్ వేదికగా వన్డే వరల్డ్ కప్ 2023 జరగనుండటంతో.. సెప్టెంబర్ మొదటి వారంలోనే ఈ టోర్నీని నిర్వహించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. మూడు వారాల్లోనే ఈ సీజన్‌ను ముగించనున్నారు. 2020లో తొలిసారి ఈ టోర్నీకి తెరలేవగా.. కరోనా వైరస్ కారణంగా నిరవధికంగా వాయిదా పడింది. మళ్లీ 2021లో తొలి సీజన్‌ను కొనసాగించగా.. కరోనా క్వారంటైన్ నిబంధనలతో ఆసీస్ తప్పుకుంది. రెండో సీజన్ సెప్టెంబర్ 2022లో జరిగింది.ఈ రెండు సీజన్లలో సచిన్ సారథ్యంలో ఇండియా లెజెండ్స్ టీమ్ విజేతగా నిలిచింది. ఇండియా లెజెండ్స్ తరుపున యువరాజ్ సింగ్, వీరేంద్ర సెహ్వాగ్, జహీర్ ఖాన్, ఇర్ఫాన్ పఠాన్ వంటి మాజీ క్రికెటర్లు ఆడారు. ఇండియా లెజెండ్స్‌తో పాటు శ్రీలంక, వెస్టిండీస్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, న్యూజిలాండ్, ఇంగ్లండ్, బంగ్లాదేశ్ జట్లు ఇప్పటిదాకా ఈ టోర్నీ బరిలోకి దిగగా.. ఇప్పుడు పాకిస్థాన్ చేరింది.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in